క్లుప్తంగా

వైభవంగా మండల పూజా మహోత్సవం



నాగోలు: కొత్తపేట డివిజన్ నాగేశ్వర్‌నగర్ కాలనీలో దాసాంజనేయ స్వామి ఆలయంలో శివ పంచాయతన వేద దక్షిణామూర్తి లక్ష్మీ సమేత హయగ్రీవ స్వామివారి మండల పూజ మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ ప్రత్యేక పూజలు, హోమంలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీకాంత్, విజయ్ భాస్కర్, రమేశ్, నారాయణ, నాయకులు మంచి రాజేశ్, రాకేశ్ యాదవ్, తోట మహేందర్ యాదవ్ పాల్గొన్నారు.

రైతు బజార్‌లో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌ల్లో కూరగాయల ధరల వివరాలు. టమాటా రూ.17, వంకాయ 23, బెండ 40, పచ్చిమిర్చి 35, కాకరకాయ 42, బీరకాయ 40, క్యాలీఫ్లవర్ 28, క్యాబేజీ 13, క్యారెట్ 35, దొండ 28, ఆలుగడ్డ 24, ఉల్లిగడ్డ 19, గోకరకాయ 37, దోసకాయ 18, సొరకాయ 9, పొట్లకాయ 23, అరటికాయ 10, చిక్కుడుకాయ 75, చామగడ్డ 33, మునగ 70, కందగడ్డ 45, బీట్‌రూట్ 23, కీర 35, బీన్స్ 85, క్యాప్సికమ్ 57. ఈ ధరలు ఆదివారం ఉదయం 9 గంటల వరకు అమల్లో ఉంటాయి.

వైభవంగా వార్షిక బ్రహ్మోత్సవాలు

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ పరిధిలోని సౌభాగ్యపురం కాలనీలో గల అలివేలుమంగ పద్మావతి గోదా సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానం కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో చతుర్దశ వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం స్వామివారికి ప్రత్యేక అలంకరణలు, పూజలు చేస్తున్నారు. కార్యక్రమంలో ఉపేందర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ రమణయ్య, ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి, కోశాధికారి మూర్తి, సౌభాగ్యపురం కాలనీ సెక్రటరీ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్ అరుణ

సైదాబాద్: సైదాబాద్ జీఏ–1 కాలనీలోని పద్మావతీ కమ్యూనిటీ హాల్ వద్ద రూ. 16 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ జీహెచ్‌ఎంసీ అధికారులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పలు కాలనీలు, బస్తీల్లో తాగునీరు, డ్రైనేజీ పైప్‌లైన్ పనులు జరుగుతున్నాయని ఆయా ప్రాంతాలలో పనులు పూర్తయిన వెంటనే అక్కడ కూడా నూతన రహదారులు నిర్మిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, కాలనీవాసులు రామకృష్ణ, రమేష్, ఆనంద్, జగన్, సుధీర్ పాల్గొన్నారు.

ఓల్డ్‌మలక్‌పేటలో వర్క్‌షాపు



చాదర్‌ఘాట్: 11 ఏళ్ల మోదీ ప్రభుత్వం సంకల్పంతో సాకారం కార్యక్రమాల సందర్భంగా ఓల్డ్‌మలక్‌పేట డివిజన్‌లోని మున్సిపల్‌కాలనీ సాయిబాబా టెంపుల్‌లో శనివారం వర్క్‌షాపు నిర్వహించారు. డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సతీశ్ సింగ్, హరిగౌడ్, నరసింహ, గజానంద్, రాంకోటేశ్వరరావు, చౌకి రాజు పాల్గొన్నారు.

ఉద్యోగులకు రెండో డీఏ వెంటనే చెల్లించాలి

చాదర్‌ఘాట్: రాష్ట్రంలోని ఉద్యోగులకు మొదటి డీఏ చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం రెండో డీఏ కూడా వెంటనే ఇవ్వాలని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ లెక్చరర్స్, ప్రిన్సిపాల్స్, టీచర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పి.సుధీర్ కోరారు. మలక్‌పేటలో శనివారం ఆయన మాట్లాడుతూ.. క్యాబినెట్ సమావేశంలో గురుకులాల్లో పనిచేసే ఉద్యోగులు, ఉపాధ్యాయుల ప్రస్తావన రాకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా గురుకులాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా హెల్త్ కార్డులు ఇవ్వాలని, అన్ని గురుకులాలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి ఒకటే డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని కోరారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్

భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం నుంచే ముస్లింలు ఈద్గా, మసీద్‌ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ఉల్ అజ్‌హా శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో కులమతాలకు అతీతంగా పండుగను వైభవంగా నిర్వహించారు.
– సాక్షి, నెట్‌వర్క్



కందుకూరు: నేదునూరులో ప్రార్థన అనంతరం శుభాకాంక్షలు తెలుపుకొంటున్న ముస్లింలు



తుక్కుగూడలో ఈద్గా వద్ద..



కందుకూరు: కొత్తగూడ దర్గా వద్ద ముస్లింలు



మహేశ్వరం: మన్సాన్‌పల్లిలో ముస్లింలు..



కందుకూరు: కొత్తగూడలో నమాజ్ చేస్తున్న చిన్నారులు



మహేశ్వరం: సీఐ వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న ముస్లిం మత పెద్దలు



హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్‌లో నిర్వహించిన ప్రార్థనలో ఏసీపీ కృష్ణయ్య, మైనార్టీ నాయకులు

ఆలయ చైర్మన్‌గా ఈదులకంటి ఎన్నిక

చంపాపేట: కర్మన్‌ఘాట్ శ్రీధ్యానాంజనేయ స్వామివారి ఆలయ ప్రాంగణంలో ఈఓ లావణ్య ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఆలయ పాలక మండలి సభ్యుల సమావేశంలో జిల్లా ఎండోమెంట్ సహాయ కమిషనర్ చంద్రశేఖర్ సమక్షంలో ఈదులకంటి సత్యనారాయణ రెడ్డిని ఆలయ కమిటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో పదవి అప్పగించినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఎండోమెంట్ శాఖ మంత్రి కొండా సురేఖ, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అర్చకులు సత్యనారాయణరెడ్డిని వేద మంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులుగా దిండు ప్రవీణ్‌గౌడ్, తోకటి కిరణ్ కుమార్, సింగం శెట్టి శ్రీనివాస్, జనుంపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, నారాయణ దుర్గారెడ్డి, కుకునూరి గోపాల్‌రెడ్డి, పూల నాగరాజు, కె. కవిత, ఓరుగంటి నరేశ్, కొండ్ర సంతోష్ కుమార్, బండిగారి శ్రీనివాస్‌గౌడ్, అనుముల రవీందర్‌రెడ్డి, అంబాప్రసాద్ పాల్గొన్నారు.



ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డితో పాలక మండలి సభ్యులు, ఈఓ లావణ్య

అనాథ గృహానికి పూర్వ విద్యార్థుల విరాళం

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ చిత్రలే అవుట్ కాలనీలోని అనాథ విద్యార్థి గృహంలోని స్టూడెంట్లకు చైతన్యపురిలోని చైతన్య పాఠశాల 1988 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు అండగా నిలిచారు. వారి గురువు సీతారాములు సమక్షంలో రూ.63 వేల విలువైన టెక్ట్స్ బుక్స్, కంప్యూటర్ల హెడ్ సెట్స్‌ను శనివారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా బ్యాచ్ ప్రతినిధి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. 120 మందికి చేయూత నివ్వాలనే సంకల్పంతో ముందుకు వచ్చామన్నారు. భవిష్యత్తులో వారి చదువులు, ఉద్యోగాలకు కూడా సహాయ సహకారాలు అందిస్తామని మరొక బ్యాచ్ ప్రతినిధి శ్రీ కృష్ణ పేర్కొన్నారు. అనంతరం 120 మంది విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అనాథ విద్యార్థి గృహ అధ్యక్షుడు మార్గం రాజేశ్, శంకర్, రాజేశ్వర్ రెడ్డి, మారుతీ ప్రసాద్, సతీశ్, సంధ్య, కల్పన, శ్రీదేవి, జ్యోతి, అనిత పాల్గొన్నారు.



టెక్ట్స్ బుక్స్, హెడ్ సెట్స్ అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

మ్యాన్‌హోళ్లు ఛిద్రం..!

- పగిలిన మూతలు
- పొంచి ఉన్న ప్రమాదం
- పట్టించుకోని అధికారులు

నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు ప్రమాదకరంగా మారాయి. వాటి మూతలు నాసిరకంగా ఉండడంతో చిన్న చిన్న వాహనాలు వాటిపై నుంచి వెళ్తుండడంతో పగిలిపోతున్నాయి. అయినా మూతలు మార్చడంలో జలమండలి అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని జలమండలి అధికారులు పగిలిన మ్యాన్‌హోళ్ల మూతలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలని వాహనదారులు, కాలనీలవాసులు కోరుతున్నారు.
– ఎల్‌బీనగర్



ఎల్‌బీనగర్‌లో ..



ఎన్మెడినగర్‌కాలనీలో..

11న జ్యేష్ఠాభిషేక మహోత్సవం

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ అష్టలక్ష్మీ ఆలయంలో ఈనెల 11 న జ్యేష్ఠమాస జ్యేష్ఠ పౌర్ణమి జ్యేష్ఠానక్షత్రముక్త సందర్భంగా జ్యేష్ఠాభిషేక మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం ఆలయంలో శ్రీ సూక్త హవనం, భూసమేత మన్నారాయాణ స్వామివారికి అభిషేకం, ఉత్తమోత్తము అభిషేకం, 473 రాగి కలశముతో జ్యేష్ఠాభిషేక మహోత్సవం ఉంటుందని పేర్కొన్నారు. జ్యేష్ఠా నక్షత్రంలో జన్మించినవారు, ఇంటికి జ్యేష్ఠులైన స్త్రీ, పురుషులు ఎవరైన ఈ అభిషేకం చేసుకుంటే సకల గ్రహదోషాలు తొలిగి సకల శుభములు కలుగుతాయని వారు తెలిపారు.

బాలుడి అదృశ్యం



నాగోలు: ఇంటి నుండి బయటకు వెళ్లిన బాలుడు అదృశ్యమైన ఘటన నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగోలు డివిజన్ పరిధిలోని జైపురికాలనీ నివాసం ఉండే గొరిగె ఐలమ్మ సోదరుడు ఆగమయ్య కొంతకాలం క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. అనంతరం అతని భార్య కుమారుడు మల్లేశ్‌ను ఐలమ్మ దగ్గర వదిలేసి వెళ్లింది. మల్లేశ్ (11) నాగోలు ప్రభుత్వ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్నాడు. ఈనెల 5 న మల్లేశ్ ఇంట్లో నుంచి బయటికి వెళ్లి తిరిగిరాలేదు. దీంతో చుట్టుపక్కల ఇతర ప్రాంతాల్లో వెతికిన ప్రయోజనం లేక పోవడంతో శనివారం నాగోలు పోలీస్ స్టేషన్‌లో ఐలమ్మ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్‌ఎన్‌డీపీ పనుల జాప్యంతో ఇబ్బందులు

చైతన్యపురి: ఎస్‌ఎన్‌డీపీ పనుల్లో జాప్యం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి అన్నారు. డివిజన్‌లోని గడ్డిఅన్నారం, కమలానగర్, పీఅండ్‌టీ కాలనీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సరూర్‌నగర్ చెరువు లోతట్టు కాలనీలు వర్షాకాలంలో ముంపునకు గురవుతున్నాయన్నారు. పనులు త్వరగా పూర్తి చేస్తే ముంపు సమస్య తప్పుతుందన్నారు.

అన్ని మతాలను గౌరవించాలి

హస్తినాపురం: ప్రతిఒక్కరూ అన్ని మతాలను గౌరవించాలని అప్పుడే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని మాజీ రాజ్యసభ సభ్యుడు, సీపీఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా అన్నారు. శనివారం బక్రీద్ పండుగను పురస్కరించుకుని నందనవనం కాలనీ జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం కాలనీలో కుల మతాలకతీతంగా దళిత, గిరిజన, బలహీన వర్గాల మైనార్టీ ప్రజలు నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో మీర్‌పేట మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ ఐఎస్‌సీయూఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.గోపాల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అల్మాస్‌గూడలో తడి-పొడి చెత్తపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ అధికారులు



తుక్కుగూడ: మంఖాల్‌లో ప్రజలకు అవగాహన కలిపిస్తున్న అధికారులు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

బడంగ్‌పేట్ కమిషనర్ వసంత

బడంగ్‌పేట్: తడి–పొడి చెత్తను వేరు చేయాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పి.వసంత సూచించారు. ఇళ్ల ముందుకు వస్తున్న ఆటోల్లో మాత్రమే చెత్తను వేసి స్వచ్ఛ సర్వేక్షన్‌కు సహకరించాలని ఆమె కోరారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా శనివారం తడి, పొడి చెత్తపై అల్మాస్‌గూడలోని కాలనీవాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నిత్యం మనం శుభ్రంగా ఉండటం ఎంత ముఖ్యమో అలాగే చుట్టూ పరిసరాలను అంతే శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. వ్యర్థాలను కవర్లలో కట్టి విసిరి పారేయకూడదన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండక పోతే అనారోగ్యాల పాలు అవుతారని గుర్తు చేశారు. అనంతరం చెత్త బుట్టలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ శ్యామ్‌సుందర్, డీఈ వెంకన్న, శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు అవగాహన

తుక్కుగూడ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం తుక్కుగూడ మున్సిపాలిటీ వ్యాప్తంగా కొనసాగుతుంది. శనివారం పుర వ్యాప్తంగా అధికారులు పరిసరాల పరిశుభ్రత– సంపూర్ణ ఆరోగ్యం అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు. మంఖాల్ గ్రామంలో పారిశుద్ధ కార్మికులకు చెత్త డబ్బాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సామిక్‌కుమార్, ఆర్ఐ మల్లేష్, సీనియర్ అసిస్టెంట్లు స్ఫూర్తి, ప్రశాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ రాష్ట్రాన్ని దోచుకుంది

- కాంగ్రెస్ నేతల మండిపాటు
- అవినీతిపరులను ప్రభుత్వం వదలదని వెల్లడి

కడ్తాల్: పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ప్రాజెక్టుల పేరుతో తెలంగాణను లూటీ చేశారని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ ఆరోపించారు. శనివారం కడ్తాల్‌లో వారు మాట్లాడుతూ.. రాష్ట్ర సంపదను కొల్ల గొట్టిన అవినీతి పరులను, కాంగ్రెస్ ప్రభుత్వం ఉపేక్షించబోదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి అక్రమలపై కమిషన్ నోటీసులు ఇస్తేనే మాజీ సీఎం, బీఆర్‌ఎస్ నాయకులు తట్టుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. నోటీసులు అందుకున్న వారు కమిషన్ ముందు హాజరైతే ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 17 నెలల కాలంలోనే, అనేక అభివృద్ధి సంక్షేమ, కార్యక్రమాలను కొనసాగిస్తోందని తెలిపారు. ఇది తట్టుకోలేక బీఆర్‌ఎస్ నాయకులు విష ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో మాజీ ఉప సర్పంచ్ జగన్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

విత్తనాల కొనుగోలులో జాగ్రత్త

- మండల వ్యవసాయ అధికారి రవినాథ్
- పలు దుకాణాల్లో తనిఖీలు



యాచారంలో లైసెన్స్‌డ్ దుకాణాల్లో తనిఖీలు చేస్తున్న మండల వ్యవసాయాధికారి రవినాథ్

యాచారం: వానాకాలం సీజన్‌లో విత్తనాల కొనుగోలులో రైతులు జాగ్రత్తగా ఉండాలని మండల వ్యవసాయాధికారి రవినాథ్ సూచించారు. మండల పరిధిలోని మాల్, యాచారం కేంద్రాల్లో లైసెన్స్‌డ్ విత్తనాల విక్రయ దుకాణాల్లో శనివారం ఆయన తనిఖీలు చేశారు. ఏయే రకాల విత్తనాలు ఉన్నాయి. ఎంత ధరకు విక్రయిస్తున్నారు..? స్టాక్ బోర్డులు ఏర్పాటు చేశారా..? రశీదులు ఇస్తున్నారా..? తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. లైసెన్స్‌డ్ డీలర్ల వద్దే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు. అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని యజమానులను హెచ్చరించారు.

‘అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకు రాలేదు’

మొయినాబాద్: బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎనికేపల్లి భూములు సాగుచేస్తున్న రైతులకు పట్టాలెందుకు ఇవ్వలేదని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కీసరి సంజీవరెడ్డి ప్రశ్నించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మాజీ మంత్రి సబితారెడ్డికి అధికారంలో ఉన్నప్పుడు రైతులు ఎందుకు గుర్తుకు రాలేదన్నారు. ఎనికేపల్లిలోని సర్వే నంబర్ 180లో ఉన్న వంద ఎకరాల భూమిని డెబ్బై ఏళ్ల నుంచి సాగుచేసుకుంటున్న రైతులకు మూడుసార్లు మంత్రిగా పనిచేసిన సబితారెడ్డి అప్పట్లోనే పట్టాలు ఇచ్చి ఉంటే ఇప్పుడు ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదన్నారు. బీఆర్‌ఎస్ చేసే రాజకీయ డ్రామాలను ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి ఊరేగింపు



ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

శంకర్‌పల్లి: పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో రెండు నుంచి వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం హనుమాన్ దేవాలయం నుంచి అయ్యప్పస్వామి ఆలయం వరకు ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణం నుంచే కాకుండా చుట్టుపక్కల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తీర్థప్రసాదాలు స్వీకంచారు. ఊరేగింపులో ఆలయ కమిటీ సభ్యులు మోహన్, ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్, పాండురంగారెడ్డి, జంగయ్య పాల్గొన్నారు.

పేదలకు వరం ‘ఇందిరమ్మ’

- కాంగ్రెస్ నాయకులు
- పలు గ్రామాల్లో ఇళ్ల నిర్మాణ పనుల ప్రారంభం

మంచాల: ఇందిరమ్మ పథకం పేదలకు వరమని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంచాల పీఏసీఎస్ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆరుట్లలో ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పేదవాళ్ల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో అర్హులైన పేదలందరికీ ఇళ్లు మంజూరయ్యేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎల్లేశ్, మాజీ సర్పంచ్‌లు పండరీనాథ్, యాదయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు సత్తయ్య, శ్రీకాంత్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహ, కృష్ణ, బుగ్గరాములు, భౌరమ్మ, లక్ష్మణ్, యాదమ్మ, బాబు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

కడ్తాల్: అర్హులైన ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, చరికొండ మాజీ ఎంపీటీసీ అద్దాల రాములుగౌడ్ అన్నారు. గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వడమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మహేందర్‌గౌడ్, హరిచంద్ర, కర్ణాకర్, జంగయ్య, జగన్, చంద్రయ్య తదితరులు ఉన్నారు.